# ఆమోసు 9వ అధ్యాయము

యెహోవా బలిపీఠమునకు పైగా నిలిచియుండుట నేను చూచితిని. అప్పుడు ఆయన నా కాజ్ఞ ఇచ్చినదేమనగా–
గడపలు కదలిపోవునట్లుగా పై కమ్ములనుకొట్టి వారందరి తలలమీద వాటిని పడవేసి పగులగొట్టుము; తరువాత
వారిలో ఒకడును తప్పించుకొన కుండును, తప్పించుకొనువారిలో ఎవడును బ్రదుకకుండును నేను వారినందరిని
ఖడ్గముచేత వధింతును. 2 వారు పాతాళములో చొచ్చిపోయినను అచ్చటనుండి నా హస్తము వారిని బయటికి
లాగును; ఆకాశమునకెక్కిపోయినను అచ్చటనుండి వారిని దింపి తెచ్చెదను. 3 వారు కర్మెలు పర్వతశిఖమున దాగినను
నేను వారిని వెదకిపట్టి అచ్చటనుండి తీసికొని వచ్చెదను; నా కన్నులకు కనబడకుండ వారు సముద్రములో
మునిగినను అచ్చటి స్వరమునకు నేనాజ్ఞ ఇత్తును, అది వారిని కరచును. 4 తమ శత్రువులచేత వారు చెరపట్టబడినను
అచ్చట నేను ఖడ్గమున కాజ్ఞ ఇత్తును, అది వారిని హతము చేయును; మేలు చేయుటకు కాదు కీడుచేయుటకే నా
దృష్టి వారిమీద నిలుపుదును. 5 ఆయన సైన్యములకధిపతియగు యెహోవా; ఆయన భూమిని మొత్తగా అది
కరిగిపోవును, అందులోని నివాసులందరును ప్రలాపింతురు, నైలునదివలెనే అదియంతయు ఉబుకుచుండును,
ఐగుప్తుదేశపు నైలునదివలెనే అది అణగిపోవును. 6 ఆకాశమందు తనకొరకై మేడగదులు కట్టుకొనువాడును,
ఆకాశమండలమునకు భూమి యందు పునాదులు వేయువాడును ఆయనే, సముద్ర జలములను పిలిచి వాటిని
భూమిమీద ప్రవహింపజేయువాడును ఆయనే; ఆయన పేరు యెహోవా. 7 ఇశ్రాయేలీయులారా, మీరును
కూషీయులును నా దృష్టికి సమానులు కారా? నేను ఐగుప్తు దేశములో నుండి ఇశ్రాయేలీయులను, కఫ్తోరు
దేశములో నుండి ఫిలిష్తీయులను, కీరు దేశములోనుండి సిరియనులను రప్పించితిని. 8 ప్రభువైన యెహోవా కన్ను
ఈ పాపిష్ఠి రాజ్యము మీదనున్నది, దానిని భూమిమీద ఉండకుండ నాశనము చేతును. అయితే యాకోబు
సంతతివారిని సర్వనాశనము చేయక విడిచిపెట్టుదును; ఇదే యెహోవా వాక్కు. 9 నేనాజ్ఞ ఇయ్యగా ఒకడు ధాన్యము
జల్లెడతో జల్లించినట్లు ఇశ్రాయేలీయులను అన్యజనులందరిలో జల్లింతును గాని యొక చిన్న గింజైన నేల రాలదు. 10–
ఆ కీడు మనలను తరిమి పట్టదు, మన యొద్దకు రాదు అని నా జనులలో అనుకొను పాపత్ములందరును ఖడ్గముచేత
చత్తురు. 11 పడిపోయిన దావీదు గుడారమును ఆ దినమున నేను లేవనెత్తి దాని గోడను బాగుచేసి దాని పోయిన
చోట్లను బాగుచేసి, ఎదోము శేషమును నా నామము ధరించిన అన్యజను లందరిని నా జనులు స్వతంత్రిచుకొనునట్లు
12 పూర్వపురీతిగా దానిని మరల కట్టుదును; ఈలాగు జరిగించు యెహోవా వాక్కు ఇదే. 13 రాబోవు దినములలో
కోయువారు దున్నువారి వెంటనే వత్తురు; విత్తనము చల్లువారి వెంటనే ద్రాక్షపండ్లు త్రొక్కువారు వత్తురు; పర్వతముల
నుండి మధురమైన ద్రాక్షారసము స్రవించును, కొండలన్ని రసధారలగును; ఇదే యెహోవా వాక్కు. 14 మరియు
శ్రమ నొందుచున్న నా జనులగు ఇశ్రాయేలీ యులను నేను చెరలోనుండి రప్పింతును, పాడైన పట్టణములను
మరల కట్టుకొని వారు కాపురముందురు, ద్రాక్షతోటలు నాటి వాటి రసమును త్రాగుదురు, వనమువేసి వాటి
పండ్లను తిందురు. 15 వారి దేశమందు నేను వారిని నాటుదును, నేను వారికిచ్చిన దేశములో నుండి వారు ఇక
పెరికి వేయబడరని నీ దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నాడు.

# Amos 9

1 I saw the LORD standing upon the altar: and he said, Smite the lintel of the door, that the
posts may shake: and cut them in the head, all of them; and I will slay the last of them with
the sword: he that fleeth of them shall not flee away, and he that escapeth of them shall not
be delivered. 2 Though they dig into hell, thence shall mine hand take them; though they
climb up to heaven, thence will I bring them down: 3 And though they hide themselves in
the top of Carmel, I will search and take them out thence; and though they be hid from my
sight in the bottom of the sea, thence will I command the serpent, and he shall bite them: 4
And though they go into captivity before their enemies, thence will I command the sword,
and it shall slay them: and I will set mine eyes upon them for evil, and not for good. 5 And
the Lord GOD of hosts is he that toucheth the land, and it shall melt, and all that dwell
therein shall mourn: and it shall rise up wholly like a flood; and shall be drowned, as by the
flood of Egypt. 6 It is he that buildeth his stories in the heaven, and hath founded his troop
in the earth; he that calleth for the waters of the sea, and poureth them out upon the face of
the earth: The LORD is his name. 7 Are ye not as children of the Ethiopians unto me, O
children of Israel? saith the LORD. Have not I brought up Israel out of the land of Egypt?
and the Philistines from Caphtor, and the Syrians from Kir? 8 Behold, the eyes of the Lord
GOD are upon the sinful kingdom, and I will destroy it from off the face of the earth;
saving that I will not utterly destroy the house of Jacob, saith the LORD. 9 For, lo, I will
command, and I will sift the house of Israel among all nations, like as corn is sifted in a
sieve, yet shall not the least grain fall upon the earth. 10 All the sinners of my people shall
die by the sword, which say, The evil shall not overtake nor prevent us.

11 In that day will I raise up the tabernacle of David that is fallen, and close up the breaches
thereof; and I will raise up his ruins, and I will build it as in the days of old: 12 That they
may possess the remnant of Edom, and of all the heathen, which are called by my name,
saith the LORD that doeth this. 13 Behold, the days come, saith the LORD, that the
plowman shall overtake the reaper, and the treader of grapes him that soweth seed; and the
mountains shall drop sweet wine, and all the hills shall melt. 14 And I will bring again the
captivity of my people of Israel, and they shall build the waste cities, and inhabit them; and
they shall plant vineyards, and drink the wine thereof; they shall also make gardens, and
eat the fruit of them. 15 And I will plant them upon their land, and they shall no more be
pulled up out of their land which I have given them, saith the LORD thy God.